V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా..

ఆదివారం
08-11-2026

RNI No : TGTEL/25/A1676

సంపుటి : 02 | సంచిక : 116 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



మేడిగడ్డ వద్ద పాతిపెట్టడమే వాళ్లకు

సరైన శిక్ష

- కాళేశ్వరం కట్టామని చెప్పుకుంటారు.. కూలితే మాత్రం బాధ్యత తీసుకోరు
- తెలంగాణ వరప్రదాయనిగా మారే ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టారు
- ప్రాజెక్టు పేరు మార్చి, స్థలం మార్చి, అంచనాలు పెంచి కాళేశ్వరం కట్టారు
- ఎల్‌నినో విషయంలోనూ బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- ప్రపంచవ్యాప్తంగా కరవు వస్తే తెలంగాణలోనే వచ్చినట్లు మాట్లాడుతున్నారు
- లగచర్లను నాయిడా తరహాలో అభివృద్ధి చేస్తాం
- యాసంగిలో ఆరుతడి పంటలు మాత్రమే వేయాలి
- విపక్ష నేతల తప్పుడు మాటలు నమ్మి మోసపోవద్దు
- తమను గెలిపించలేదని ప్రజలపై కేసీఆర్ కుటుంబం పగబట్టింది
- ఓటు వేయలేదనే కక్షతో అబద్ధాలు చెప్పి ఆగం చేయాలని చూస్తున్నారు
- హకీంపేటలో బహిరంగ సభలో బీఆర్ఎస్‌పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

2లో

పదేళ్లలో పాలమూరు జిల్లాలో ఏ ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని, పదేళ్లలో రూ.20 లక్షల కోట్ల బడ్జెట్ చేతికి వచ్చినా ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ వరప్రదాయనిగా మారే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టారని, ప్రాజెక్టు పేరు మార్చి, స్థలం మార్చి, అంచనాలు పెంచి కాళేశ్వరం కట్టారని, కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ హయాంలోనే కట్టారని, అప్పుడే కుప్పకూలిందని విమర్శలు చేశారు. కొడంగల్ నియోజకవర్గం హకీంపేటలో సీఎం పర్యటించారు. హకీంపేటలో అగ్రి ఎక్స్‌పో స్టాళ్లను పరిశీలించారు. రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను సీఎం ప్రారంభించారు. బహిరంగ సభలో మట్లాడుతూ గత ప్రభుత్వంపై నిప్పులు కురిపించారు. అనంతరం ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.



రెండు జీవనదులున్నా నల్లగొండకు

తీరని నీటి కష్టాలు

గోదావరి - కృష్ణా నదుల అనుసంధానమే పరిష్కారం

- డిండికి ఏదుల నుంచి నీళ్లు తేవడం అంత సులువు కాదు
- ఏదులకే 2 టీఎంసీల నీళ్లు వచ్చే పరిస్థితి లేదు
- ఎల్లూరు పంపుహౌస్ డిజైన్ మార్పుతో పాలమూరుకు నష్టం చేశారు
- కాళేశ్వరం అడిషనల్ టీఎంసీతో బస్వాపూర్ మీదుగా డిండి ఎత్తిపోతలకు నీళ్లు ఇవ్వడమే శాశ్వత పరిష్కారం
- నల్గొండకు నీళ్లు తేవటం చేతకాక అధికార పార్టీ నేతలు
- రెండు జిల్లాల మధ్య పంచాయితీ పెడుతున్నారు
- ఈ ముఖ్యమంత్రిని రేసుగుర్రం అనుకుంటే కీలుగుర్రంగా మారిపోయాడు
- ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ నాన్ పర్ ఫార్మింగ్ అసెట్ గా మిగిలిపోయింది
- ఈ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, పరిష్కారాలు చూపుతోంది టీఆర్ఎస్ మాత్రమే
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

2లో



విశ్వంభర, నల్లగొండ:

డిండి రిజర్వాయర్ కు ఏదుల నుంచి నీళ్లు తెస్తామంటూ మహబూబ్ నగర్, నల్గొండ ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. అసలు ఏదులకే 2 టీఎంసీల నీళ్లు తేవటం సాధ్యం కాదంటే..అక్కడ నుంచి డిండికి నీళ్లు ఎలా తెస్తారని ప్రశ్నించారు. డిండి రిజర్వాయర్ కు నీళ్లు తేవాలంటే గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేయటమే సరైన పరిష్కారమని చెప్పారు. దానికి సంబంధించిన టెక్నికల్ డీయిటెల్స్ ను వివరిస్తూ డిండి రిజర్వాయర్ వద్దే శనివారం ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డిండి రిజర్వాయర్ కు ఏదులను సోర్స్ పాయింట్ గా చేసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన ప్రకటనపై తీవ్రంగా మండిపడ్డారు. ఏదుల నుంచి డిండికి నీళ్లు తేవటం అంత సులువు కాదని చెప్పారు. శ్రీశైలం నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకే 2 టీఎంసీల నీళ్లు తీసుకోలేని పరిస్థితి ఉంటే డిండికి నీళ్లు ఎలా తెస్తారని ప్రశ్నించారు. పైగా శ్రీశైలం నుంచి నీళ్లు తీసుకునే లెవల్ 800 అడుగుల నుంచి 820 అడుగులకు పెరిగిందని గుర్తు చేశారు. ఎల్లూరు పంపుహౌస్ ను ఓపెన్ కట్ నుంచి అండర్ గ్రౌండ్ గా మార్చడంతోనే సమస్య వచ్చిందని చెప్పారు. అప్రోచ్ చానల్ 140 మీటర్ల నుంచి 50 మీటర్లకు తగ్గిపోయిందని..ఎల్లూరు పంపుహౌస్ కోసం చేపట్టిన బ్లాస్టింగ్స్ తో కల్వకుర్తి పంపు హౌస్ లో ఒక పంపు పేలిపోయిందన్నారు.

భగవద్గీత చదివి రాజకీయాల్లోకి వచ్చా

- రాజకీయాలంటే ఎప్పుడూ ఇష్టం ఉండేది కాదు
- రాజీవ్ గాంధీ హత్య తర్వాత తాను రాజకీయాల్లోకి రావాలా వద్దా అనే విషయంలో తీవ్ర అంతర్మథనానికి లోనయ్యా
- నవంబర్ 10న విడుదల కానున్న సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్-ఎ జర్నీ ఆఫ్ లవ్'లో ఈ విషయాలను పేర్కొన్న సోనియా గాంధీ



2లో

విశ్వంభర, నేషనల్ బ్యూరో:

రాజకీయాల్లోకి పూర్తి స్థాయిలో రాకముందు తాను ఎదుర్కొన్న అంతర్గత సంఘర్షణ, మానసిక వేదన గురించి కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ వెల్లడించారు. 1990ల చివరలో కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు తన దివంగత భర్త రాజీవ్ గాంధీ, అత్త ఇందిరా గాంధీల చిత్రపటాల ముందు నుంచి వెళ్లే ప్రతిసారీ తనలో వేదన, అసహాయభావం కలిగేవని చెప్పారు. తనకు రాజకీయాలంటే ఎప్పుడూ ఇష్టం ఉండేది కాదని అన్నారు.

మాటిచ్చా.. రోడ్డు వేశాకే మీ ఊరికి వచ్చా

కేవలం 14 నెలల్లోనే రోడ్డు పనులను పూర్తి చేయించి, ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం

మంత్రి వాకిటి శ్రీహరి



2లో



కాచం సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుంట్ల కవిత



విశ్వంభర,నల్గొండ:తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు , తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాచం సత్యనారాయణ తండ్రిబిక్షమయ్య ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నార్కట్పల్లి అమ్మనబోలులోని కాచం సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి , ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బిక్షమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ పాల్గొన్నారు.



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు , తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాచం సత్యనారాయణ తండ్రి కాచం బిక్షమయ్య ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న అరుణోదయ విమలక్క,నార్కట్పల్లి అమ్మనబోలులోని కాచం సత్యనారాయణ కుటుంబాన్నిపరామర్శించి , ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బిక్షమయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపడమే దీపావళి అసలైన స్ఫూర్తి : గవర్నర్ శివప్రతాప్ శుక్లా

ప్రేమానురాగాలు, సేవాభావం, పరస్పర సహకారంతో పండుగ జరుపుకోవాలి

లోక్‌భవన్ పరివారంతో గవర్నర్ దంపతుల దీపావళి సంబరాలు

ఉద్యోగులకు మిఠాయిలు, కానుకల పంపిణీ



2లో